

రాగడపలో నేలవాలిన వరిచేను

## వర్షానికి నేలవాలిన వరి

త్రిపురారం, డిసెంబర్ 7: తుఫాను కారణంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరి చేను నేలవాలింది. కొంత మంది రైతులు సన్నాలకు బదులుగా సాంబమసూరి సాగు చేశారు. వాటి కోత సమయం మరో పదిహేను రోజులు ఉండగా.. మూడు రోజులుగా కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి వరిపంటంతా నేలవాలింది. పొలాల్లో నీళ్లు నిల్వ ఉండడంతో నేలవాలిన వరి కంకులు మొలకెత్తుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ సారి సాగునీరు తక్కువగా ఉన్నా కష్టపడి పంటను పండిస్తే అకాల వర్షం పంటను దెబ్బతీసిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- తాసీల్దార్ జమీరొద్దీన్



ధాన్యాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ జమీరొద్దీన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 7 : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తాసీల్దార్ జమీరొద్దీన్ సూచించారు. గురువారం మండలంలోని పాములపాడు, ఆగామోత్కూర్, చిరుమర్తి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటా వేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం తడువకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు ధాన్యం కాంటా ఎంత వరకు పూర్తి చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉంటే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ అక్తర్అలీ, ఏపీఎం నిజామొద్దీన్ ఉన్నారు.

# సాయుధ దళాల్లో పాల్గొన్న వారికి అండగా నిలువాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్




ఫ్లాగ్‌డే సందర్భంగా విరాళం అందిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నీలగిరి, డిసెంబర్ 7 : సాయుధ దళాల్లో పాల్గొని యుద్ధంలో గాయపడిన, వీరమరణం పొందిన వారికి ప్రతి పౌరుడు అండగా నిలువాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా యుద్ధంలో గాయపడిన, వీరమరణం పొందిన వారి సాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన నాటి నుంచి యుద్ధంలో గాయపడిన, వీరమరణం పొందిన వారి సాయార్థం రాష్ట్ర స్థాయిలో గవర్నర్, జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యములో పతాక దినోత్సవ నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నిధికి ప్రజల వద్ద నుంచి విరాళాలు సేకరించనున్నట్లు చెప్పారు. ఈనిధి ద్వారా మాజీ సైనికులకు, సైనిక వితంతువులకు వారిపై ఆధారపడిన వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. అనంతరం ఎన్‌సీసీ స్కాట్స్, మాజీ సైనికులు, ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిలకు ఫ్లాగ్ డే స్టిక్కర్ అందించి వారి నుంచి విరాళాలు సేకరించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయల్లో అధికారులు, వాణిజ్య సంస్థల నుంచి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి మక్బూల్ అహ్మద్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

- డీడబ్ల్యూఓ కృష్ణవేణి




సమావేశంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ కృష్ణవేణి

మిర్యాలగూడ, డిసెంబర్ 7: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని డీడబ్ల్యూఓ కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్‌లో మహిళలకు పోషకాహారం, సాధికారత, లింగ నిర్ధారణ, భ్రూణహత్యలు వంటి వాటిపై అవగాహన కల్పించి మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎవరైనా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు. లింగ నిష్పత్తి పెరుగుదలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యం కరంగా ప్రవర్తిస్తే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీఓ మమత, డీహెచ్ఈడబ్ల్యూ సునీత, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీశ్, సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, పద్మ, సుశీల, జ్యోతి, డీపీఏ సైదమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎస్ సెట్‌లో పద్మిట్‌పల్లి వాసి ప్రతిభ



పల్లె నాగార్జున

దేవరకొండరూరల్, డిసెంబర్ 7 : మండలంలోని పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన పల్లె నాగార్జున ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన టీఎస్ సెట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్ర వ్యాప్తంగా 39 వేల మంది పరీక్ష రాయగా.. 2వేల మంది మాత్రమే అర్హత సాధించారు. నాగార్జున ఉస్మానియా యూనివర్సిటీలోనే ఆంగ్లంలో పీజీ పూర్తి చేశాడు. సెట్ పరీక్షలో అర్హత సాధించడంపై గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దేవరకొండరూరల్, డిసెంబర్ 7 : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శేరిపల్లి గేటు వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ నుంచి శేరిపల్లికి బైక్‌పై వస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రంగారెడ్డి జిల్లా పెండ్యాల గ్రామానికి చెందిన చింతోజు కిరణ్‌చారిగా గుర్తించారు.

## 108లో ప్రసవం

మోత్కూరు, డిసెంబర్ 7 : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పి విజయలక్ష్మి రెండో కాన్పు కోసం గురువారం స్థానిక పీహెచ్‌సీకి వెళ్లింది. అక్కడే పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ బైరు అనిత 108 వాహనానికి సమాచారం అందించి, అదే వాహనంలో నల్లగొండ ప్రభుత్వ దావఖానకు తరలించింది. మార్గమధ్యంలో నార్కట్‌పల్లి సమీపంలో విజయలక్ష్మికి పురిటి నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది ఆశవర్కర్ సహకారంతో వాహనంలోనే కాన్పు చేశారు. విజయలక్ష్మి మగబిడ్డకు జన్మనివ్వగా తల్లీబిడ్డను నల్లగొండలోని మాతా శిశుకేంద్రానికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది శశికిరణ్, లాధినేని సోమేశ్వర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
COMMERCIAL PLOT MAIN ROAD 12X60 PEDDAVOORA (HLIYA TO 14 KM) NALGONDA DIST.
CON : 9247272429.
NLG-

WANTED
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |




లాలయ్యగౌడ్‌కు నియామకపత్రం అందిస్తున్న సంఘం అధ్యక్షుడు వెంకన్నగౌడ్

## బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా లాలయ్యగౌడ్

గుర్రంపోడ్, డిసెంబర్ 7: బీసీ సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన పామనగుండ్ల లాలయ్య గౌడ్‌ను నియమించారు. సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెరువు వెంకన్నగౌడ్ గురువారం లాలయ్యగౌడ్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లాలయ్యగౌడ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట అయితరాజు నాగరాజు, ఆంజనేయులు, పిల్లి వెంకన్న, మర్రి శ్రీను ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

# మిల్లర్లు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, డిసెంబర్ 7 : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్‌సీఐకి అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో పౌరసరఫరాలశాఖ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2022-23 వానకాలం సీజన్‌లో ఇచ్చిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్‌ను ఇంకా కొంతమంది మిల్లర్లు పూర్తి చేయలేదని, వారంతా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వానకాలం టార్గెట్ పూర్తి చేసిన మిల్లర్‌లు యాసంగికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై రైస్ మిల్లర్లను అధికారులు అప్రమత్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, పౌసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, భద్రాద్రి, వెంకటేశ్వర్లు, కిరణ్ పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

- ఏఓ సైదానాయక్

మాడ్గులపల్లి, డిసెంబర్ 7: సాగునీటి ఎద్దడి ఉన్న రైతులు యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఏఓ సైదానాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో రైతులకు అవగాహ కల్పించారు. వేరుశెనగ, జొన్న వంటి వాటిని సాగు చేసుకోవాలని, సరైన పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలను పాటించి ఎరువుల దుకాణాల్లో నాణ్యమైన పురుగు మందులను కొనుగోలు చేయాలని, రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.